# బాత్ ఖానీ

## [వార్డెన్లు]

"వూచిరాజు"

మీసరంజాం అంతా వచ్చింది. అయితే వార్డను కోర్సు కానిచ్చినట్టేనా?

అహా! ఊదేశాను. అంతా
యెంత పదిహేనురోజుల
సంబరమేగా యేడ్చి!

పదిహేనురోజులూ కోర్సుకువెళ్ళి విన్నట్టేనా?

ఆ అక్కడక్కడ మొత్తం
ఒక ఐదారురోజులు కేటాయిస్తే.

ఈ మాత్రమేనా.

ఉంకోటుందనుకోండి
అది అంత చెప్పుకోతగ్గది
కాదు.

ఆఖర్న ఏదన్నా టీపార్టీలాంటిదా?

అలాంటివాటిల్లో మన
కెప్పుడూ గైరు హాజరుండదే.

ఏదో శలవిస్తారూ కొంచెం—

ఇదుండ్లా. ఆఖర్న వాళ్ళు పెట్టుకొనే Examination.

అయితే విషవాయువును గురించి చెప్పినట్టేనా మీకు?

అవి రెండురకాలు. ఒకటి
చర్మమును కరుచునవి. రెండు
చర్మమును కరవనివి అని.

సరేగాని B. B. C. అంటే ఏమిటో కొంచెం అనండి.

మరే బాంబే బరోడా....చ
B. B. C. అంటే ఇదికదు
టండీ.— బొప్పాయిపాలెం
బోడిముండల కాన్ఫరెన్సు,

చత్కనికూత. అదేగదుటయ్యా 'టేర్' గాసంటేను.

Bromo Benzyl cyanide బ్రోమో బెంజిల్ సైనైడ్.

గాసుగురించి మనకు పునాది
సరిగ్గా దిగలేదు లెండి.

పోనీ ఇది చెప్పండి.

చెబుతా వినండి.

ఆ వింటాను చెప్పండి.

ఏమిటది.
మీరు చెప్పబోయేది.

ఇదా, కుక్కకొసన
తోకఉందా లేక తోక
కొసన కుక్కఉందా అన్న
సమస్యగురించేనా.

అదిగాదు. శత్రువిమానం వస్తే Un-paid warden అయిన మీరవలంబించే సంవిధానం గురించి.

ఏముందీ, షెల్టరొండు
స్వీకరించుటయే.

ఇంతేనా మరేంలేదూ?

మరచిపోయినా ఒక will's సిగిరెట్టుపాకెట్
యుతంగా.

అయితే బాంబుపడితేనో—

ప్రేలుడు బాంబయితేనా
మైలున్నర ఉరికిగాని
వెనక్కుచూణ్ణు.

చిచ్చుబాంబయితే,

సిగిరెట్టు వెలిగించు
కోని మరీ.

బుఱ్ఱకూడదీసుకో S. P సంధించాలి.

హా, Silence please
గా ఉండాలి. కాని ఆరూలు
వద్ద బాంబుకు తెలుస్తుందా అని నా సందేహం.

అయితే S. P. ఎప్పుడు ఎందుకు ఉపయోగించాలో తెలుసా?

సంతర్పణలో. తినటానికి.

తమమాటల్లో అర్థం పాటించమని మనవి.

S. P. అంటే సుద్దపప్పుగా
దాన్నిగురించేగా మీరు మా
టలాడుతుంటా.

కాదు. స్టిరపంపు. స్టిరపంపు మహాశయా.

మరచిపోయా 'అంచేత
నీటిజల్లును వాడవలెను. ధార

కావలిసినచో ధారవచ్చునట్లు
ను జల్లు కావలిసిన జల్లు వచ్చు
నట్లును ఆ రబ్బరు ట్యూబు.
చివర పిచ్చికారిలో ఏర్పా
టున్నది'

టక్ టక్.

కాపీరైటు' రౌతుబుక్కు
డిపో, రాజమండ్రి. 1942
విమానదాడి—ప్రజారక్షణ.

భలే, మీ మేధాశక్తి అప్పుడప్పుడు అమోఘం. దీనికి నీకు వందితపతకం యిచ్చుకోవచ్చు కంట్రోలర్ మహాశీనుగ.

నిజం. మీరన్నది. నిజం.

అక్కడక్కడా బక్కెట్లతో నీళ్ళుపెట్టిఉన్నయ్యే, దేనికి?

బాంబులు అందులో పడి
ఆరిపోవడానికి.

ఇంకోజవాబు ప్రయత్నించండి.

దీన్నిగురించి Instructor
అరిచేరోజున పూరీ కూర
సంహారంలో నిమగ్న
డైయుండటంవల్ల వినటంలో
కొద్ది తఖరారువచ్చి
ఉంటుంది. మరొహాటక
గండి.

'కూ' అని ఏకధాటి కూత యెప్పుడొస్తుంది?

ఏవన్నా చిన్నపిల్ల వాడి
కాలుతొక్కితే.

All clear అదే గదుటోయ్

ర్. ర్. ర్.

ఆల్‌క్లియర్ అంటే ఏమిటి నీ అభిప్రాయం?

ఆ. ఏముంది. సశేషం.
లేకుండా గెడ్డాం చేయించడం.

అబ్బే.

ఇదై ఉంటుంది. గెడ్డాం
తలాకూడా నున్నగా
కొట్టించడం.

అయితే ఇంత అసమాన జ్ఞానసంపన్నుడివి. నీ వార్డనత్వం వల్ల ఎంతమంది రక్షింపబడతారంటావు?

ఎంతలే. బాంబులుపడితే,
నే లేకుంటే ఒక
10 ప్రాణాలు లేచాయి
అనుకోండి. నేనుంటే
సులభంగా ఇంకో
10 మంది, పైన ఒకళ్లు.

# గిరిశిఖరికి....

ఓగిరిధారీ!
ఓగిరిధారీ!
తారుణ్యంలో
తమస్సు తెరలో
కన్నావా యేం
కన్నులు కానక....!
ఈ యెడారిలో
యీగిరిసీమల
వొంటరిగా మము
విసిరా వెందుకు....?
గిరి శిఖరం ప్రాకీ ప్రాకీ
కైవల్యం పొందమనా!
వారి వహములూ,
మృగాంకబింబం,
తటిల్లతావళి
జీవనృత్య...

వీక్షించాలని
వేగిరపడితిని—
కొండ కొమ్మపై
కురభీక్నటిలో
పంచమిజ్యోత్స్న
విపంచీస్థాయిని
నగ్నిక నాట్యము
నటియదలచితిని—
కాని యిదేమిటి!!
మెట్టు మెట్టుకూ
కల్పాంతధృతి
ఝంఝూవాతం!
కుపితగ్రీష్మని
తప్తకవోష్ణం!
ఇంద్రప్రోదిని
రుద్రధ్వానం!

ఇన్నీదాటుకు
శిఖరం చూస్తే
పరేతరాట్టుకు
బలియిస్తావేం?
కృతాంతపాశం
వురిపోస్తావేం?
అంతులేని యీ
యాత్రను చూస్తే
ప్రాణిపడే యీ
పాట్లను చూస్తే
శౌద్ధోదనిలా
త్యజించుదామని
జయించుదామని
సూచిస్తుందేం
ఓగిరిధారీ!

—విజయా ఏల్చూర్